ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : టి రామకృష్ణ   సంపుటి : 01   సంచిక : 124 మంగళవారం 27-5-2025

**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# హద్దు దాటితే మట్టిలో కలవాల్సిందే..



**గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహోద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పిల్లల ముందు తండ్రిని దారుణంగా చంపి ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులకు సవాల్ విసిరారని అన్నారు. మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో పాకిస్తాన్‌కు చూపించామన్నారు. పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోందని మోదీ పేర్కొన్నారు.. భారత మహిళల సింధూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేసినట్టు ప్రకటించారు. పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భారతదేశ మహిళలకు హాని కలిగించేవారు లేదా ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసేవారు మట్టిలో కలవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు.పహల్గామ్ ఘటన దేశాన్ని కదిలించింది.. కఠినమైన చర్య తీసుకోవాలని అంతా డిమాండ్ చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 22న, దాడి చేసిన వారిని ఆపరేషన్ సిందూర్‌తో మట్టిలో కలిపేశామన్నారు. సైన్యానికి స్వేచ్ఛా హస్తం ఇచ్చామని.. దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది తాము సాధించి చూపించామన్నారు. మహిళల సిందూరాన్ని తొలగించే ధైర్యం చేయండి.. ఇక మీ పరిస్థితి ఎలా ఉంటుందో చూపిస్తాం అంటూ.. ప్రధాని మోదీ పాకిస్తాన్, ఉగ్రవాదులను హెచ్చరించారు.**

11 ఏళ్ల క్రితం ఇదే రోజు ప్రధాని పగ్గాలు చేపట్టానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మే 26ని ఒక ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. 2014లో ఇదే తేదీన తాను తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. “ఈ రోజు మే 26. 2014లో ఇదే తేదీన, నేను మొదటిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను మొదట, గుజరాత్ ప్రజలు నన్ను ఆశీర్వదించారు, తరువాత కోట్లాది మంది భారతీయులు నన్ను ఆశీర్వదించారు.” అంటూ మోదీ పేర్కొన్నారు. వడోదర తర్వాత దాహోద్‌కు వెళ్లిన ప్రధాని, భారతీయ రైల్వేలకు కొత్త గిఫ్ట్ ఇచ్చారు. దాహోద్‌లో రైలు ఇంజిన్ల తయారీ కర్మాగారాన్నిదేశానికి అంకితం చేశారు ప్రధాని మోదీ. ఈ ప్లాంట్‌లో తయారైన తొలి ఎలక్ట్రిక్ రైల్ ఇంజిన్‌కు ప్రధాని పచ్చజెండా ఊపారు.


**భారతీయ రైల్వేల లోడింగ్ కెపాసిటీ పెంచబోతున్నాయి**

ఈ రైలు ఇంజిన్లు. ఇక్కడ 9000 హార్స్‌పవర్ సామర్థ్యమున్న ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్ల ఉత్పత్తి చేస్తారు. వేలాది కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్రమోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం భారత్‌ను ద్వేషించడం, మనకు హాని కలిగించే మార్గాల గురించి ఆలోచించడమేనని మండిపడ్డారు. కానీ భారత్ మాత్రం దేశం లోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్ లోని దావోద్‌లో రూ.24 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని

మిగతా 2లో

- నెలాఖరులోగా లేదా వచ్చే నెల మొదటి వారంలో కేబినెట్, పిసిసి కార్యవర్గ విస్తరణ
- ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే అందుబాటులో లేకపోవడంతో వాయిదా 30న మరోసారి ఢిల్లీకి రావాలని సిఎం రేవంత్,
- పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు అధిష్ఠానం ఆదేశం మంత్రివర్గ విస్తరణలో అవకాశాలు రాని వారికి పిసిసి కూర్పులో కీలక పదవులు ఎఐసిసి పెద్దలతో సిఎం
- రేవంత్, పిసిసి అధ్యక్షుడి వరుస భేటీలు

# విస్తరణపై మరోసారి భేటీ



**హైదరాబాద్ :** రాష్ట్ర కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైంది. ఈనెలాఖరు లేదా వచ్చేనెల మొదటివారంలో మంత్రివర్గ, పిసిసి కార్యవర్గ విస్తరణ జ రిగే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ నెల 30వ తేదీన మరోసారి ఢిల్లీకి రావాలని సిఎం రేవంత్‌రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అధిష్టానం సూచించింది. అయితే, సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఢిల్లీలో రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌లు బిజీబిజీగా గడిపారు. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవుల భర్తీ గురించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వారు విన్నవించారు. దీంతో రేవంత్, మహేశ్ కుమార్ గౌ డ్‌లు వరుసగా కాంగ్రెస్ అగ్రనేతలతో సోమవారం భేటీ కావడం ప్రాధాన్యత సం తరించుకుంది. దీంతోపాటు రాహుల్‌గాంధీతో కెసి వేణుగోపాల్ భేటీ అయి మం త్రివర్గ విస్తరణ, పిసిసి కూర్పుపై

మిగతా 2లో

# రిజిస్ట్రేషన్లకు ఇక ఆధార్ ఈ సంతకం



- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- ఆర్మూర్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్
- కార్యాలయాల్లో తక్షణమే ప్రారంభం

**హైదరాబాద్ :** అవినీతిరహితంగా , పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నే పథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర రెవె న్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆ దేశించారు. ఈ ఆధార్–ఈ సంతకం వల్ల 10 నుం చి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని మంత్రి పేర్కొన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌ల శాఖ ఐజీ జ్యోతి బుద్ధప్రకాశ్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉ న్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి

మిగతా 2లో

# అంత్యక్రియలు పూర్తి..

- మావోయిస్టుల సంచలన లేఖ.. ఎందుకంటే..
- కేశవరావు టీమ్‌లో ఉన్న ఆరుగురు మావోయిస్టులు ఇటీవలే లొంగిపోయారు
- ద్రోహులు ఇచ్చిన సమాచారం మేరకే నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్
- 35మంది ప్రాణాలు అడ్డుపెడితే ఏడుగురం సురక్షితంగా బయటపడ్డామని లేఖ
- పాకిస్థాన్‌తో చర్చలు జరిపినప్పుడు తమతో చర్చలు జరిపితే తప్పేంటని ప్రశ్న
- ఎనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలకు భద్రతా బలగాలు అంత్యక్రియలు

2





# ముంబైలో రెడ్ అలర్ట్ .. 107 ఏళ్ల నాటి వర్షపాత రికార్డు బద్దలు


దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వర్షం కురుస్తోంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం 11 గంటల సమయానికి బీఎంసీ పరిధి లోని చాలా ప్రదేశాల్లో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా దక్షిణ ముంబై వానల ప్రభావం తీవ్రంగా ఉంది. సోమవారం మధ్యాహ్నం ఐఎంఈ ముంబై, థానే, రాయగడ్, రత్నగిరి ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాలతోపాటు వీటి పొరుగు జిల్లాల్లో కూడా

మిగతా 2లో

# 8న విచారణకు రండి



**హైదరాబాద్ :** మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో నోటీసులు అందించింది. ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఏసీబీ తనకు నోటీసులు జారీ చేసిన విషయాన్ని కేటీఆర్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఫార్ములా ఈ కేసులో మే 28న విచారణకు హాజరు కావాలని ఏసీబీ నాకు నోటీసు ఇచ్చింది. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ, నేను ఖచ్చితంగా ఏజెన్సీలతో సహకరిస్తాను. ఇప్పటికే పలు కార్యక్రమాల కోసం లండన్, అమెరికాకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నాను. నేను తిరిగి వచ్చిన వెంటనే వారి ముందు హాజరవుతాను. ఏసీబీ అధికారులకు కూడా ఇదే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలిపాను’అని అన్నారు.అదే సమయంలో 48 గంటల క్రితం, నేషనల్ హెరాల్డ్ కేసులో డబ్బు సరఫరా చేసినందుకు ఈడీ ఛార్జిషీట్‌లో రేవంత్ రెడ్డి పేరు కనిపించింది. నీలాండరింగ్ కేసులో రేవంత్ రెడ్డి ప్రమేయం ఉందని ఒక్క బిజెపి నాయకుడు కూడా రేవంత్ రెడ్డిపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు’ అని ప్రశ్నించారు.



# కేరళ తీరంలో భారీ సరుకు నౌక మునక

**కేరళ :** కేరళ తీరానికి భారీ స్థాయి పరిణామంలో చమురు తెట్టు ముప్పు తలెత్తింది. లైబేరియా రవాణా నౌక ఎంఎస్‌ఇ ఎల్సా 3 కేరళ తీరపు దక్షిణ ప్రాంతంలోని కొల్లాంకు సమీపంలో సముద్రంలో మునిగింది. ఈ భారీ స్థాయి రవాణా నౌక అత్యంత ప్రమాదకర, సముద్ర జలచరాల ప్రాణాంతకమైన పదార్థాలు ఉన్నాయి. మొత్తం 13 కంటైనర్లలో 12 వరకూ విష ప్రమాదకర కాల్షియం కార్బైడ్ రసాయనాలు ఉన్నాయని వెల్లడైంది. సముద్ర పర్యావరణానికి ఇక్కడ విస్తరించుకునే చమురు తెట్టు పొరలు నష్టం కల్గిస్తాయని ఆందోళన చెందుతున్నారు. ట్యాంకులో వందలాది టన్నుల ఇంధనం కూడా ఉందని కోస్ట్ గార్డు తెలిపారు. ఈ భారీ నౌక క్రమేపీ సముద్రంలోకి

మిగతా 2లో

# విస్తరణపై మరోసారి భేటీ

చర్చించారు. అంతకుముందు కెసి వేణుగోపాల్‌తో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావడంతో పాటు మంత్రివర్గ విస్తరణ, పిసిసి కూర్పులో పేర్ల గురించి చర్చించినట్టుగా తెలిసింది. అయితే మంత్రివర్గ విస్తరణ లో అవకాశం రాని ఆశావహులైన ఎమ్మెల్యేలకు కచ్చితంగా పిసిసి కూర్పులో అవకాశం ఇచ్చేలా చూడాలని సిఎం రేవంత్, కెసి వేణుగోపాల్‌కు సూచించినట్టుగా తెలిసింది.

**బిసిలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని రాహుల్‌కు పిసిసి అధ్యక్షుడి వినతి**

అయితే మంత్రివర్గ విస్తరణపై భారీగా అంచనాలు నెలకొన్న నేపథ్యంలో అధిష్టానంపై ఒత్తిడి అధికంగా ఉండడంతో అధిష్టాన పెద్దలు కూడా ఆచితూచి వ్యవహారిస్తున్నట్టుగా తెలిసింది.

ప్రస్తుతం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ఆయన వచ్చిన తరువాత మంత్రివర్గ విస్తరణ, పిసిసి కూర్పునకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ వస్తుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతోపాటు సోమవారం సాయంత్రం తన కుటుంబ సభ్యులతో ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని మర్యాదపూర్వకంగా పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలవడంతో పాటు పిసిసి కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణలో బిసిలకు రెండు పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు, జై బాపు, జై బీంల గురించి కూడా రాహుల్‌కు పిసిసి అధ్యక్షుడు వివరించారు.

**పిసిసి కూర్పులో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 70 శాతం అవకాశం**

పిసిసి కార్యవర్గంపై ఇప్పటికే అధిష్టారం ఒక అవగాహనకు వచ్చినట్టుగా తెలిసింది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ఈనెల 30వ తేదీ తరువాత మరోమారు సిఎం రేవంత్‌ను, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లను ఢిల్లీ రావాలని అధిష్టానం సూచించింది. మల్లికార్జున ఖర్గే ప్రస్తుతం ఢిల్లీలో అందుబాటులో లేకపోవడంతో కార్యవర్గం ప్రకటనవాయిదా వేసినట్టుగా కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. పిసిసి కార్యవర్గంలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్‌లతో పాటు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవులను ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. పిసిసి కార్యవర్గ కూర్పులో సామాజిక సమీకరణాలకు కూడా కాంగ్రెస్ పెద్దపీట వేయనున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు సుమారు 70 శాతం అవకాశం కల్పించనున్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**4 వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, 10 నుంచి 20 మంది ఉపాధ్యక్షులుగా...**

%ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను కాంగ్రెస్ పార్టీ నియమించనుంది. ఇందులో పార్టీ సీనియారిటీతో పాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని ఈ పదవులను భర్తీ చేయనున్నట్టుగా తెలిసింది. దాదాపు 10 నుంచి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించాలని అధిష్టానం నిర్ణయించినట్టుగా సమాచారం. పార్టీ జనరల్ సెక్రటరీ లేదా ప్రధాన కార్యదర్శి పార్టీలో కీలకమైన పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహారాలను చూస్తారు. ప్రతి జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శులు ఉండేలా అధిష్టానం జాగ్రత్తలు తీసుకున్నట్టుగా తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి నుంచి ఎక్కువ మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉందని, మొత్తంగా దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**పార్టీ కార్యదర్శులుగా 40 మంది...**

పార్టీ కార్యదర్శులుపార్టీ తీసుకునే నిర్ణయాలను అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉంది. పార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్‌లుగా 5 నుంచి 10 మంది, పార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీలకు సంబంధించి 5 నుంచి 10 మందికి అవకాశం -కల్పించనున్నట్టుగా తెలిసింది.

**నాకు కూడా మంత్రి పదవి ఇవ్వండి: విజయశాంతి విజ్ఞప్తి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలు కావొస్తున్న ఇప్పటికీ ఇంకా కేబినెట్ విస్తరణ చేయలేదు. దీంతో పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కొత్తగా మంత్రివర్గంలో ఎవరికీ చోటుదక్కుతుందన్న దానిపై చర్చ నడుస్తోంది. మంత్రి పదవుల రేసులో వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ప్రేమ్‌సాగర్ రావు, బాలునాయక్, రాంచంద్రా నాయక్‌ల పేర్లు వినిపిస్తుండగా ప్రస్తుతం ఎమ్మెల్సీ, సినీనటి విజయశాంతి పేరు కూడా తెరపైకి వచ్చింది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి తనకు కేటాయించాలని ఆమె అధినాయకత్వాన్ని కోరుతున్నట్టుగా సమాచారం. అయితే ఖాళీగా ఉన్న ఆరు బెర్త్‌ల్లో ఐదింటిని భర్తీ చేయవచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. బిసిలకు 2, ఓసి 1, ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్కటి చొప్పున మంత్రి పదవులను భర్తీ చేస్తారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటుండగా సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఇందులో మార్పులు, చేర్పులు ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఓసిలకు 2 మంత్రి పదవులు కూడా దక్కే అవకాశం ఉందని సమాచారం. క్రమ శిక్షణా కమిటీ -సభ్యులుగా 7 నుంచి 10 మంది తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

**హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సిఎం**

మూడు రోజుల క్రితం ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకు ప్రధాని, మంత్రులను కలిసిన ఆయన ఆది, సోమవారాల్లో ఏఐసిసి అగ్రనేతలతో భేటీ అయి సోమవారం రాత్రి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

**రాష్ట్ర పరిస్థితుల గురించి రాహుల్‌కు వివరించా: పిసిసి అధ్యక్షుడు**

ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసిన అనంతరం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్‌కు వివరించానని ఆయన పేర్కొన్నారు. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశానని ఆయన తెలిపారు. త్వరలోనే పూర్తి చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారని పిసిసి అధ్యక్షుడు పేర్కొన్నారు. మంత్రి వర్గ విస్తరణతో పాటు త్వరలోనే పిసిసి కమిటీల ప్రకటన ఉంటుందన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి తమకు వచ్చిన వినతుల గురించి వివరించామని పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బిసిలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాల గురించి కెసి వేణుగోపాల్ పార్టీ అధిష్టానంతో మాట్లాడుతున్నారని, త్వరలోనే పిసిసి కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు.

# కేటీఆర్‌కు అండగా హరీష్ రావు, కవిత





**హైదరాబాద్ :** ఫార్ములా రేస్ కేసు నేపథ్యంలో కేటీఆర్ ను విచారణకు రావాల్సిందిగా ఏసిబి నోటీసులు ఇవ్వడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు, కేటిఆర్ సోదరి కవిత తప్పు పట్టారు. మేరకు వారు తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. ఇది రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర అంటూ హరీష్ రావు ధ్వజమెత్తారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభద్రతాభావం లో ఉందని అందుకే కేటీఆర్ కు నోటీసులు ఇచ్చిందని మండిపడ్డారు. ఇలాంటి దొంగ కేసులు.. కోర్టు ముందు తేలిపోతాయని ఆ విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ కేసు విషయంలో కేటీఆర్ వెంట మేముంటామని ప్రకటించారు హరీష్ రావు. నిజం త్వరలోనే.. ఈ కేసులో బయటకు వస్తుందని పోస్ట్ పెట్టారు హరీష్ రావు.

**తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి..**

తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానంటూ ట్వీట్ చేశారు ఎమ్మెల్సీ కవిత.

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటిల రాజకీయ క్రీడలో భాగంగానే ఏసీబీ నోటీసులు జారీ చేసినట్లు స్పష్టమవుతోంది. మా పార్టీ నాయకులకు వరుస నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉన్నట్లు తేటతెల్లమైంది" అంటూ ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా తట్టుకొని నిలబడ్డ చరిత్ర కేసీఆర్ సైనికులదని కవిత అన్నారు.

# అందాల పోటీలకు రూ.200 కోట్లు..

# చేపపిల్లల పంపిణీకి రూ.100 కోట్లు లేవా?:హరీశ్‌రావు




అందాల పోటీలకు రూ.200 కోట్లు ఉంటాయి. కానీ చేప పిల్లల పంపిణీకి రూ100 కోట్లు లేవా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, పాలమాకుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పండగ సాయన్న ముదిరాజ్, కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాలను శాసనమండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్‌తో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..విగ్రహాలను ఆవిష్కరించడం ఎంత ముఖ్యమో వారి జీవితాలను అందరూ ఆదర్శంగా తీసుకోవడం అంతే ముఖ్యం అన్నారు. పండగ సాయన్న తన ప్రాణాలను లెక్కచేయకుండా పేదల కోసం పోరాడి చివరికి ప్రాణాలను వదలడం ఎంతోమందికి ఆదర్శం అని అన్నారు.ప్రభుత్వం ముదిరాజ్‌లను ఉద్ధరించిందేమీ లేదని, ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటుతున్నా చేప పిల్లలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం రూ.120 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల్ని చెరువుల్లో, ప్రాజెక్టులలో పోసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సగం జిల్లాల్లోనే చేప పిల్లలను పంపిణీ చేసి మిగతా జిల్లాలను మరిచారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో వానాకాలం రాకముందే టెండర్లకు పిలిచామని పేర్కొన్నారు. జూన్ నెల వచ్చినా ఇప్పటికీ ఈ ప్రభుత్వం చేప పిల్లల టెండర్లు పిలవకపోవడం శోచనీయమని అన్నారు. .ఈ సంవత్సరమైనా బడ్జెట్ కేటాయించి అన్ని చెరువుల్లో, కుంటల్లో చేప పిల్లలు వదలాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమీషన్ల కోసం అభివృద్ధి పనుల పేరిట హెచ్ఎండబ్ల్యూఎస్ లో రూ.10 వేల కోట్లకు జిహెచ్ఎంసిలో రూ.7 వేల కోట్లకు, హెచ్ఎండిఏలో రూ.20 వేల కోట్లకు టెండర్లు పిలిచి సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఫ్యూచర్ సిటీలో రేవంత్ రెడ్డి భూములు కొనుక్కున్నారని, కేవలం దాని కోసమే 6 లైన్ రోడ్డు వేసుకోవడానికి రూ. కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.

కమీషన్లకోసం, జేబులు నింపుకోవడానికి, ఢిల్లీకి కప్పం కట్టడానికి లక్ష కోట్ల టెండర్లను పిలుస్తున్నారని విమర్శించారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న శాసనమండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ..బిసి-డిలో ఉన్న ముదిరాజ్‌లను బిసిఎలో చేర్చకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ముదిరాజుల్లో ఐక్యత లోపంతో ఇప్పటికీ 70 శాతం మంది అభివృద్ధికి దూరంగా ఉన్నారని ఇప్పటికైనా అందరూ కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పేదల కోసం పోరాటం చేసి అమరులైన గొప్ప గొప్ప వ్యక్తుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. దీనిలో భాగంగానే ప్రముఖుల విగ్రహాలు రాష్ట్రమంతటా నెలకొల్పుతున్నామని గుర్తు చేశారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన వెంటనే కేవల్ కిషన్ పండుగను అధికారికంగా నిర్వహించి సరిపడా నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన అనంతరం హైదరాబాద్‌కు తొలి మేయర్‌గా కృష్ణస్వామి ఎన్నిక కావడం ముదిరాజ్‌లందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిజాప శ్రీకాంత్ రెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు యామ ధర్మ, వివిధ గ్రామాల ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# కొంచెం శ్రమకే ఆయాసమా?

కొన్ని మెట్లు ఎక్కగానే ఊపిరి సరిగ్గా ఆడటం లేదా? ఆయాసంగా అనిపిస్తున్నదా? ఏ కొంచెం శారీరక శ్రమ చేసినా ఊపిరి సరిపోవడం లేదంటే దాన్ని తేలిగ్గా తీసుకోకూడదు. వయసు పెరగడం, అలసట వల్ల ఇలా జరుగుతుంది. దీన్ని అయిదు ప్రధాన ఆరోగ్య సమస్యలకు హెచ్చరికగా భావించాలి. ఏదైనా అనుమానం అనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. తగిన చికిత్స తీసుకోవాలి.

**రక్తహీనత..** శరీరం తగిన మోతాదులో ఎర్ర రక్త కణాలు లేదా హిమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేయకపోతే రక్తహీనత (ఎనీమియా) వస్తుంది. హిమోగ్లోబిన్ మనం పీల్చిన గాలి నుంచి ఆక్సిజన్ గ్రహించి శరీర అవయవాలకు సరఫరా చేస్తుంది. హిమోగ్లోబిన్ తగ్గితే శరీర కణజాలానికి ఆక్సిజన్ తగినంతగా అందదు. దీంతో శ్వాసించే క్రమం తగ్గిపోతుంది. ముఖ్యంగా శారీరక శ్రమ చేస్తున్నప్పుడు ఇలా జరుగుతుంది. కాబట్టి, చర్మం పచ్చబడటం, బలహీనత, అలసట మొదలైన వాటితో బాధపడుతుంటే అది రక్తహీనత లక్షణం కావచ్చు.

**గుండెజబ్బులు..** చిన్న ప్రయత్నానికే ఊపిరి సరిగ్గా ఆడటం లేదంటే అది గుండెజబ్బుకు సంకేతం కావచ్చు. వయసు పెరిగేకొద్దీ గుండె రక్తాన్ని పంప్ చేసే శక్తి తగ్గుతూ వస్తుంది. దీంతో ఊపిరితిత్తుల్లో ఫ్లూయిడ్ పేరుకుంటుంది. మెట్లెక్కేటప్పుడు మీకు కండ్లు తిరగడం (డిజినెస్), కాళ్లవాపు, ఛాతినొప్పి లాంటి సమస్యలు వేధిస్తుంటే డాక్టర్‌ను కలవాలి. ఇది గుండె సమస్యలకు సంకేతం అయ్యుంటుంది.

**ఊపిరితిత్తుల సమస్యలు...** మన శరీరానికి కావాల్సిన ఆక్సిజన్‌ను సరఫరా చేయడమే ఊపిరితిత్తుల పని. శ్వాసించడం కష్టమైపోతున్నదంటే అది ఊపిరితిత్తుల సమస్య కావచ్చు. ఆస్తమా, బ్రాంకైటిస్, ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ), క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) లాంటివి ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తాయి. ఫలితంగా ఏ కొంచెం శ్రమపడ్డా శ్వాసలో ఆటంకం (డిస్ప్నోయియా) కలుగుతుంది. దగ్గు, శ్వాస గుర్‌గుర్‌మని రావడం (వీజింగ్), ఛాతీలో అసౌకర్యంగా అనిపిస్తుంటే జాగ్రత్తగా ఉండాలి.

**ఒత్తిడి- ఆందోళన...** ఒత్తిడి, ఆందోళన కారణంగా కూడా ఊపిరి సరిగ్గా ఆడదు. అధిక ఒత్తిడి వల్లశరీరం అడ్రినలిన్ హార్మోన్‌ను ఎక్కు వగా విడుదల చేస్తుంది.ఇదిశ్వాసించే క్రమాన్ని పెంచుతుంది. దీంతో సరిగ్గా శ్వాస పీల్చుకోవడం లేదనే భ్రమలో పడిపోతారు.

**అధిక బరువు వల్ల...** అధిక బరువు ఉంటే శరీరం తన సాధారణ విధులను నిర్వర్తించడానికి మరింత ప్రయత్నం చేయాల్సి వస్తుంది. అధిక కొవ్వు వల్ల దయాఫ్రమ్, ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పడుతుంది. ఇది ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీంతో ఏ కొంచెం శారీరక శ్రమ చేసినా శ్వాస సరిపోని పరిస్థితి తలెత్తుతుంది.

# హద్దు దాటితే మట్టిలో కలవాల్సిందే..

ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదే రోజు తొలిసారి పీఎంగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోడీ గుర్తు చేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని , తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని, వ్యాఖ్యానించారు. సోమవారం గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన దాహొద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆయనను ఘనంగా సత్కరించారు.

దాహొద్‌లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించారు. వెరావల్ అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్ దాహొద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు.

“దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు , ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు.

కానీ ఈరోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోంది ” అని మోడీ అన్నారు. అనంతరం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ “2022 లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైంది.” అని వెల్లడించారు. వేదిక వద్దకు చేరుకోవడానికి ముందు మోడీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోడీ పై పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# రిజిస్ట్రేషన్లకు ఇక ఆధార్ ఈ -సంతకం

సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బు కింగ్‌తో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్- ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని పొంగులేటి తెలిపారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పఠాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా సబ్ రిజిస్ట్రార్‌లను నియమించామన్నారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్ల పనితీరు ఉండాలని మంత్రి ఆదేశించారు.

# అంత్యక్రియలు పూర్తి..

**ఛత్తీస్‌గఢ్ :** మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టులు తొలిసారిగా సంచలన లేఖ విడుదల చేశారు. లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారం మేరకే నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిందని చెప్పారు. 6నెలలుగా మాడ్ ప్రాంతంలోనే నంబాల ఉన్నట్లు ప్రకటించారు. కేశవరావు టీమ్‌లో ఉన్న ఆరుగురు మావోయిస్టులు ఇటీవలే లొంగిపోయారని మావోయిస్టులు లేఖలో తెలిపారు.

వారు ఇచ్చిన సమాచారంతోనే ఎన్‌కౌంటర్ జరిగిందని చెప్పుకొచ్చారు. కేశవరావును సురక్షిత ప్రాంతానికి తరలిస్తామంటే ఆయన ఒప్పుకోలేదని అన్నారు. కేశవరావు కోసం 35మంది ప్రాణాలు అడ్డుపెడితే ఏడుగురం సురక్షితంగా బయటపడ్డామని తెలిపారు. 27మంది ఎన్ కౌంటర్‌లో చనిపోయారని చెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిపినప్పుడు తమతో చర్చలు జరిపితే తప్పేంటని ప్రశ్నించారు. స్పెషల్ జోనల్ కమిటీ వికల్ప్ పేరుతో ఈ లేఖను మావోయిస్టులు విడుదల చేశారు.

**అంత్యక్రియలు పూర్తి..** కాగా, మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు అంత్యక్రియలు ఇవాళ(సోమవారం) సాయంత్రం పూర్తి అయ్యాయి. మాడ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబర్ల కేశవరావు చనిపోయిన విషయం తెలిసిందే. కేశవరావు మృతదేహాన్ని అప్పగించాలంటూ బలగాలని కుటుంబ సభ్యులు కోరారు. కేశవ్‌రావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించకుండా భద్రతా బలగాలు అంత్యక్రియలు పూర్తిచేశారు. అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సలైట్లకు పోలీసులు అంత్యక్రియలు నిర్వహించారు. నాలుగు రోజులుగా మృతదేహాన్ని అప్పగించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. నక్సల్ చీఫ్ బసవ రాజుతో సహా ఎనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను భద్రతా బలగాలు అంత్యక్రియలు పూర్తి చేశారు.

# ముంబైలో రెడ్ అలర్ట్.. 107 ఏళ్ల నాటి వర్షపాత రికార్డు బద్దలు

అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ఉదయం వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని పేర్కొఇంది. బీఎంసీ పరిధిలో ఉదయం 11 గంటల నాటికి నారిమన్ పాయింట్ స్టేషన్ (252.మి.మీ) బైకుల్లా ఈవార్డ్ (213మి.మీ), కొలాబా (207మి.మీ), మెరైన్ లైన్స్, చందన్‌వాడీ (180 మి.మీ), మెమోన్‌వాడ (183 మి.మీ), వర్లీ (171 మి.మీ )వర్షపాతం నమోదైంది. నేటి ఉందయం కొలాబాలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఇక కొలాబా అబ్జర్వేటరీలో మే నెలలో వర్షపాతం 295 మి.మీ గా నమోదైంది. మే నెలలో 107 ఏళ్లలో కురిసిన అత్యధిక వర్షపాతం ఇదే. ఈసారి మహారాష్ట్రలో పది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాల ప్రభావం మొదలైంది. సాధారణంగా జూన్ 5 నుంచి ఇవి ప్రారంభమవుతూ ఉంటాయి. 1990 తర్వాత సీజన్ కంటే ఇంత ముదుగా ముంబైలో వర్షాలు పడడం ఇదే తొలిసారి.

# కేరళ తీరంలో భారీ సరుకు నౌక మునక

కూరుకుపోతూ ఉండటాన్ని గుర్తించిన తీర ప్రాంత రక్షక దళాలు సకాలంలో రంగంలోకి దిగాయి. దీనితో నౌక సిబ్బంది ప్రాణాపాయం నుంచి గట్టెక్కింది. నౌక అదుపు తప్పడంతో కంటైనర్లు సముద్రంలోకి ఒరిగిపొయ్యాయి. నౌక ఎందుకు మునిగిపోయిందని వెంటనే తెలియలేదు. ఈ ప్రాంతంలో కాలుష్య విస్తరణ నివారణకు వెంటనే భారతీయ నౌకదళం, తీర ప్రాంత రక్షక దళం వెంటనే రంగంలోకి దిగింది. ముందుగా ఈ ప్రాంతంలోకి కాలుష్య నివారణ యంత్రాలతో కూడిన సాక్షం నౌకను ప్రవేశపెట్టారు. ఎప్పటికప్పుడు ఈ ప్రాంతంలో చమురు తెట్టెలు విస్తరించకుండా చేసేందుకు అవసరం అయిన చర్యల గురించి సిబ్బంది కార్యక్షేత్రంలోకి దిగింది. ఆదివారం రాత్రి పొద్దుపోయిన తరువాత నౌక మునిగిన ఘటన జరిగింది. సోమవారం కొల్లాం తీరంలో నౌకా దళం పెద్ద ఎత్తున జాగ్రత్తలకు దిగింది కొన్ని కంటైనర్లు తీర ప్రాంతం వైపు విషపూరిత చమురుతో కొట్టుకుంటూ రావడంతో స్థానికులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నౌక సిబ్బందిలో రష్యా, ఉక్రెయిన్ జార్జియాకు చెందిన వారు ఉన్నారని వెల్లడైంది. ఈ కేరళ తీరంలో ఇప్పుడు ప్రమాదం జరిగిన ప్రాంతం సుసంపన్న జీవ వైవిధ్య ప్రాంతం. అంతేకాకుండా భారతదేశపు అత్యంత ప్రసిద్ధి గాంచిన పర్యాటక స్థలం. ఇక్కడికి కాలుష్య కాసారం ముప్పు ఏర్పడటంలో స్థానికంగా అధికారులలో కలవరం ఏర్పడింది. ఎప్పటికప్పుడు చమురు తెట్టు వ్యాప్తిని గుర్తించే పరికరాలు, తీసుకోవల్సిన జాగ్రత్తల యంత్రాలతో కూడిన ప్రత్యేక విమానాలను ఈ ప్రాంతంలో మోహరించారు.

## ర్యాంకులు సాధించిన విద్యార్థి వెంకటేష్ ను అభినందించిన ఉపాధ్యాయులు.




**కొల్లాపూర్, మే 26. (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థి వెంకటేష్ పదవ తరగతి ఫలితాలలో జిల్లా రెండో ర్యాంకు 572 మార్కులు, పాలీసెట్ యందు 57 ర్యాంక్, టి జి ఆర్ జె సి సెట్ లో 16 ర్యాంక్ ను సాధించారు. పదవ తరగతి పరీక్ష తో పాటు పాలిసెట్ లోను ,టి జి ఆర్ జె సి సెట్ లోను ర్యాంకులు సాధించినందుకు విద్యార్థి వెంకటేష్ ను కొల్లాపూర్ లోని జిల్లా పరిషత్ గాంధీ స్మారకోన్నత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంగారు శోభారాణి, ఉపాధ్యాయులు రంగి నేని కృష్ణ, అబిదల్లి, అల్వాల్ అర్జున్ గౌడ్, మోహన్ రాజు, సతీష్, బాలయ్య, విజయలక్ష్మి, శ్రీదేవి, నారాయణ, భాస్కర్, నరేందర్ రెడ్డి ,గాల్ రెడ్డి, రాధాకృష్ణ ,సుధాకర్ సింగ్ తదితరులు అభినందించారు. అలాగే పాఠశాల విద్యార్థి ఎం.డి. రాఖి టీవల వెలువరించిన పాలీసెట్ ఫలితాలలో 3000 ర్యాంకు ను సాధించినందుకు రాఖి నీ కూడా ఉపాధ్యాయ బృందం అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు వెంకటేష్, రాఖీ లు ఉన్నత చదువుల్లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవుతూ జీవితం లో స్థిరపడాలని ప్రత్యేకం గా శుభాకాంక్షలు తెలియజేశారు.

## గేదెల నీళ్ల కోసం రోడ్డుపై గేదెలను కట్టేసి నిరసన...



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 26** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామం లోపెట్రోల్ బంకు దగ్గర రైతు కొరివి సుశీల, పోశయ్య
గత నెల రోజుల నుండి వ్యవసాయ బాయికాడికి కరెంటు రావడం లేదు గత నెల రోజుల క్రిందట డబల్ రోడ్డుపై కరెంటు పోల్లు ఇరిగినందున రిపేరు చేసి మా బావి కాడికి వచ్చే కరెంటు పీడరు కనెక్షను ఇవ్వటం లేదు కనెక్షన్ ఇవ్వమని అడగగా చేస్తామని చెప్పి కాలయాపన చేసి మాకు డబ్బులు కావాలని పైసలు ఇస్తేనే కలెక్షన్ ఇస్తామని చెప్పడం జరిగింది. కరెంటు లేనందున, పీడరు కనెక్షన్, ఇవ్వనందున గత నెల రోజుల నుండి నీళ్లు తాపేందుకు కరెంటు బాయిలు కాటికి కరెంటు లేదు గేదెలకు బర్లకు నీళ్లు తాపానికి నాన్న తిప్పలు పడుతున్నాం మేము ఒక పేద దళిత రైతు కుటుంబం మమ్ములను ఎల్వర్లు లైన్మెన్లు ఏ ఈ పని చేస్తామని నానా తిప్పలు పెట్టుకుంటూ పనిచేయడం లేదు ఈ ఎండకు మా గేదెలకు నీళ్లు తాపనికి ముప్పు తిప్పల అవుతున్నది దయచేసి మా యందు దయతలసి ఎద విధిగా కరెంటు కనెక్షన్ ఇవ్వాలని, అధికారులకు ఎంత మొత్తుకున్నా వినిపించుకోలేదు మాకు ఏది తోయక వాళ్లకు ఇస్తామంటే చేతుల డబ్బులు లేక మేము మా కుటుంబం కలిసి గుండ్లపల్లె గురుకుల కొండాపూర్ మధ్యలో ఉన్న పెట్రోల్ బంకు మర్రిచెట్టు దగ్గర మా నాలుగు గేదెలను గుండ్ల పల్లె టు గన్నేరువరం మండలం పోయే రహదారి పైన డబల్ రోడ్డుపైన మా గేదెలను కట్టేసి నిరసన తెలుపడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలెక్షన్ ఇవ్వమని చేతులు జోడించి గేదెలకు నీళ్లకు కరెంటు ఇవ్వమని ఒక రైతుగా చేతులెత్తి దండం పెడుతున్నాం రైతు కొరివి పోశయ్య భార్య కొరివి సుశీల దంపతులు గునుకుల కొండాపూర్ నివాసులు వేడుకుంటున్నారు.

## కొల్లాపూర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని అధికారులకు కొత్త ఫోన్ నెంబర్లు వచ్చాయి.

**Newly Allotted Department Numbers of Kollapur Sub Division**

| | | |
|---|---|---|
| SE | SE/OP/Nagar Kurnool | 87124 70901 |
| DE | DE/Op/Nagarkurnool | 87124 70926 |
| ADE | ADE/OP/Kollapur | 87124 70951 |
| AE | AE/OP/Kollapur | 87124 70952 |
| AE | AE/OP/Kodair | 87124 70953 |
| AE | AE/OP/Peddakothaplly | 87124 70954 |
| Kollapur | 33/11 KV Kollapur SS | 87124 70955 |
| | 33/KV Chinthalapally SS | 87124 70956 |
| Kodair | 33/11KV Narsaipally SS | 87124 70957 |
| | 33/11KV Rajapoor SS | 87124 70958 |
| | 33/KV Kodair SS | 87124 70959 |
| P.K.Pally | 33/11KV P.K.Pally SS | 87124 70960 |
| | 33/11KV Chenapuraopally SS | 87124 70961 |
| | 33/11KV Peddakarpamula SS | 87124 70962 |

**కొల్లాపూర్, మే 26. (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి).**నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ విద్యుత్ సబ్ డివిజన్ లోని విద్యుత్ శాఖ అధికారులకు కొత్త ఫోన్ నెంబర్లు వచ్చాయని కొల్లాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ఓమేష్ గౌడ్ తెలియజేశారు. కొల్లాపూర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ అవసరాలలో ఏమైనా ఇబ్బందులు, ఇక్కట్లున్న సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించుకోవచ్చు నని ,తగిన సేవలను పొందవచ్చునని కొల్లాపూర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు కొల్లాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ఓమేష్ గౌడ్ తెలియజేశారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు



**తిరుమల : మే 26. ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** ఏపీలో వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య నాలుగు రోజులుగా పెరిగింది. ఫలితంగా ఆదివారం వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రస్తుతం సర్వదర్శనానికి 18 గంటలు పడుతోంది. గత మూడు రోజుల్లో దాదాపు 2.5 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా, శనివారం ఒక్కరోజే 90,211 మంది దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# బడి బాట పట్టిన ప్రభుత్వ పాఠశాల ల ఉపాధ్యాయులు

**కొల్లాపూర్, మే 26. (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి:యస్.పి.మల్లిఖార్జున సాగర్)**



చదువుకొనే ఈడు ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కొల్లాపూర్ మండలము కుడికిల్ల గ్రామం లో ఆదివారం రోజు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హైస్కూల్ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు.

ఈ బడిబాట కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లతో సమావేశం జరిపిన అనంతరం ఉపాధ్యాయులు గ్రామం లో తిరుగుతూ బడి ఈడు ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చదువులు చెప్పించాలని ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున , ఉపాధ్యాయులు శివుడు , ఫిజికల్ డైరెక్టర్ ఆల్వాల రామన్ గౌడ్, శ్రీమతి జ్యోతిరాణి తదితరులు బడి ఈడున్న పిల్లల తల్లిదండ్రులకు అవగాహనలను కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితం గా తెలుగు ఇంగ్లీష్ మీడియం లో చేస్తున్న విద్యా బోధనల గురించి, అలాగే ఉచితం గా పాఠ్య పుస్తకాలను, స్కూల్ డ్రెస్సులను ప్రభుత్వమే సరఫరా చేస్తున్న విషయాల గురించి, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఉచితం గా అల్పాహారం మధ్యాహ్న భోజనంలను ప్రభుత్వమే కల్పిస్తున్నదని ఉపాధ్యాయులు బడి ఈడున్న పిల్లల తల్లిదండ్రులకు తెలియజేస్తూ త్వరలో ప్రారంభం కాకున్న విద్యా సంవత్సరం లో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోని చేర్పించి విద్యాబుద్ధులు చెప్పించాలని ఉపాధ్యాయులు బడి ఈడున్న పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్టర్?



**ఖమ్మం జిల్లా:మే 26. ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు ఈరోజు వలవేసి నేరుగా పట్టుకున్నా రు. వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా.రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు పాల్గొన్నారు.

# దళితులపై దౌర్జన్యం అమానుషం.

**తీలేరు దళితవాడపై దాడి చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి.పి.సురేష్ సిపిఐ ఉమ్మడి జిల్లా నేత.**

**మరికల్ తాసిల్దార్ కార్యాలయం ఎదట దళితుల నిరసన,వినతి.**



**తీలేరు.ఈరోజు తెలంగాణ మే 26** మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామం దళితవాడపై,సిపిఐ మండల కార్యదర్శి పగిడాల రాముపై కక్షపూరితకంగా కుల దురంకార దాడి అత్యాయత్నం చేసిన పులగుర్ల శివ రాములు,వెంకట్రాములు,ఆనంద్ నిందుతులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి.సురేష్ డిమాండ్ చేశారు.తీలేరు గ్రామంలో నిన్న రాత్రి జరిగిన దాడిన ఘటన నేపథ్యంలో సోమవారం దళితులు,సిపిఐ, సిపిఎం, దళిత సామాజిక సంఘాల నేతలు బాధితులతో కలిసి మరికల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, అనంతరం మరికల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి దళితులపై దాడి చేసిన నిందితులను తక్షణ చేయాలని దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేత పి.సురేష్ మాట్లాడుతూ:-మండల కేంద్రానికి కూత పెట్టు దూరంలో ఉన్న తీలేరు గ్రామంలో మరోసారి కుల రక్కసి బుసలు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం దళిత సామాజిక వర్గానికి చెందిన సిపిఐ నేత రాము సోదరుడు కలిసి గ్రామ మాజీ సర్పంచ్ రేవతమ్మ నివాసంలో అదే గ్రామానికి చెందిన రైతుతో కౌలు విషయం చర్చిస్తుండగా అదే గ్రామానికి ముదిరాజ్ వర్గానికి చెందిన పులగుర్ల శివరాములు, వెంకట్రాములు, శ్రీనివాసులు,ఆనందు, శ్రీను కులం పేరుతో దూషిస్తూ పరుష పదజాలంతో అవమానించారని అన్నారు. అయినా దళితులు ఒక్క మాట కూడా మాట్లాడకునే ఇంటికి వెళ్లిపోయారని అన్నారు. నిందితులు సాయంత్రం మద్యం సేవించి దళితవాడపై మారణ ఆయుధాలతో అత్యాయత్నం కుట్రతో దాడికి వెళ్లారని మండిపడ్డారు. దళిత మహిళలని కూడా చూడకుండా మాటల్లో చెప్పారానంతగా నానాభూతులు తిడుతూ అగౌరవ పాలు చేశారని అన్నారు.మాదిగ జాతి కొడుకులు కాలి చెప్పులతో సమానమని హీనంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఊగిపోయారని దళితులను చంపి ఎన్ని కోట్లయినా దండగ కడతామని సవాలు విసిరారంటే దళితులపై ఎంత విద్వేషముందో అర్థమవుతున్నదని దళితుల ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఇలాంటి దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని అన్నారు. నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, దళిత మహిళ మానలను అగౌరపరిచినందున నిర్భయ చట్టం కింద కేసు నమోదుచేసి తక్షణ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి సంఘీభావంగా సిపిఎం జిల్లా నేత బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప పాల్గొని మద్దతిచ్చి మాట్లాడారు.


ఈ కార్యక్రమంలో సిపిఐ నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా నేత ,మాజీ ఉపసర్పంచ్ భీసంమోల్ల నాగరాజ్, సిపిఐ నేతలు ప్రజాసంఘాల నాయకులు దళితులు రాము రాజు దేవదాస్ కురుమన్న లక్ష్మణ్ బాలు అశాన్న, పెద్ద కుర్మన్న మొగిలన్న కిష్టప్ప రాములు శేఖర్ శ్రీను కృష్ణ వెంకటేష్ చిన్న ఆంజనేయులు మైబు వీరేశ్ వెంకటప్ప చిన్న పెంటన్న చిన్న వెంకటన్న ఆంజనేయులు బూలేటి మొగిలి,దేవమ్మ చిట్టెమ్మ మొగులమ్మ రేణుక మాసనమ్మ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# మిస్ ఇండియా వివాదంపై విచారణ!

**హైదరాబాద్:మే 26. ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి**తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా 72వ ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన బ్రిటన్‌కు చెందిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ అనూహ్యంగా ఈ పోటీల నుంచి వైదొలిగి ఈ నెల 16న తిరిగి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే తొలుత తన వ్యక్తిగత కారణాల వల్ల పోటీల నుంచి తప్పుకుంటు న్నట్లు తెలిపిన మిస్ ఇంగ్లాండ్. తమ దేశానికి వెళ్లిన తర్వాత మిస్ వరల్డ్ పోటీలపై సంచలన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఇంగ్లాండ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మిస్ వరల్డ్ పోటీల నుంచి తప్పుకోవడానికి గల కారణాలు వివరించింది.

అయితే పోటీల్లో పాల్గొనేం దుకు వచ్చిన పోటీదారుల ను పోటీల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు మేకప్‌తోనే ఉంచుతున్నారని.. టిఫిన్ చేసే సమయంలో కూడా మేకప్ తీసే అవకాశం ఇవ్వడం లేదని ఆమె ఆ ఇంటర్వ్యూలో తెలిపింది. కొన్ని సందర్భాల్లో నైట్ డ్రెస్సులతో కూడా ఉండాల్సి వస్తుందని చెప్పుకొచ్చింది. కొన్ని ఈవెంట్లలో మేల్ స్పాన్సర్లతో కూర్చోవాల్సి వస్తుందని.. ధనవంతులైన స్పాన్సర్లను అలరించేలా తమపై ఒత్తిడి తెచ్చారని సంచలన ఆరోపణలు చేసింది. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో దీనిపై తీవ్ర చర్చ నెలకొంది.

ఇక ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె ఆరోపణ ల్లో నిజానిజాలను తేల్చేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారిణి శిఖా గోయల్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది.



ఈ కమిటీలో మరో ఐపీఎస్ అధికారిణి రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయి శ్రీలతో కూడా ఉన్నారు. అయితే ఈ త్రిసభ్యకమిటీ ఇప్పటికే తమ దర్యాప్తును ప్రారంభించింది. పోటీల్లో పాల్గొన్న ఇతర యువతు లను విచారించి, వారి వాంగ్మూలాలను సేకరించ నుంది. అవసర మైతే వీడియో రికార్డింగ్ చేసి మిల్లా మాగీ ఆరోపణ ల్లో నిజమెంతో తెలుసుకో నుంది. ఆమె ఆరోపించిన విధంగా పోటీల సందర్భంగా నిర్వా హకుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేయనుంది.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి 26 మే ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్లలో రూ 40.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవర్మ కాలనీ వాసులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,గిరి,రమేష్, రంగస్వామి,చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్ మల్లికార్జున,పండు, రమేష్, వెంకట్, చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నల్లగండ్ల గ్రామం వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అభివృద్ధికి కృషి చేస్తాం జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి 26మే ఈరోజు తెలంగాణ న్యూస్ దినపత్రిక** రానున్న బక్రీద్ పర్వదినాని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రార్థనలు అన్ని ఏర్పాట్లు చేయండి,నియోజకవర్గ అభివృద్ధికి పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలనీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే ని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని,నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే ని కలిసి రానున్న బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లను చేయాలని వినతిపత్రాన్ని అందించారు. అనంతరం మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసేలా చూడాలని కోరారు.నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.



# తలసరి ఆదాయం రెట్టింపైతే ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆపలేదు






## దేశ సంపద కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం

## యుద్ధోన్మాదులు, మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరం

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి

**హనుమకొండ. ఈరోజు తెలంగాణ. మే 26**

**ఘనంగా ప్రారంభమైన సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు**

హసన్ పర్తి : గడిచిన పదేళ్ళలో దేశంలో తలసరి ఆదాయం రెట్టింపు అయితే ఆకలి చావులను, రైతుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేక పోయారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం సిపిఐ హనుమకొండ జిల్లా ద్వితీయ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అద్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరై చాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత తలసరి ఆదాయం రెట్టింపు అయితే ప్రజల కొనుగోలు శక్తి ఎందుకు పెరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదని, రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించబడలేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో సంపద అంతా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం అయిందని, అందుకే పేదల బతుకులు మారలేదని అన్నారు. మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 50 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 160 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని చెప్పారు. మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నదని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని,దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు.దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు.

**జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ ప్రజాపోరాటాలు**
**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని ప్రజాపోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్రం విఫలం అయిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం కాజీపేటలో ప్రధాని మోడీ శంఖుస్థాపన చేసిన కోచ్ ఫ్యాక్టరీ కి నేటివరకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైనపేదలకు అందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, నిలువనీడలేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నడిపింది సిపిఐ అని, జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.

**ఘనంగా ప్రారంభమైన సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు**

ఎర్రజెండాలతో ఎరుపెక్కిన హసన్ పర్తి


రెండు రోజుల పాటు జరుగనున్న సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర జెండాలు, బ్యానర్లతో, పురుషులు ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు దరించి ప్రదర్శనలో పాల్గొనడంతో హసన్ పర్తి ఎరుపెక్కింది. స్థానిక సోమశేఖర హాస్పిటల్ నుండి హైస్కూల్ వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం హైస్కూల్ లో జరిగిన బహిరంగ సభలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేదునూరి జ్యోతి, నేదునూరి రాజమౌళి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్,సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్,నకిర్త ఓదెలు, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ఆద్వర్యంలో కళాకారులు పాటలు పాడి ఉత్తేజ పరిచారు.

# చికిత్స పొందుతూ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మృతి...



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 26** గన్నేరువరం మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవీందర్ ట50 ఊ ఈ నెల 17న బైకుపై వెళ్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం కొదురుపాక, నాంపల్లి మధ్యలో బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో రవీందర్ పక్క ఎముకలు విరిగిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అంబులెన్స్ లో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రవీందర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

# నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలి. కాల్పుల విరమణ తక్షణమే ప్రకటించాలి. సిపిఐ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ.



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 26** నక్సలైట్లపై కాల్పుల విరమణ తక్షణమే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నక్సలైట్లు రాసిన లేక ప్రకారం కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అర్థమవుతుందని ఆయన తెలిపారు. నక్సలైట్లు టెర్రరిస్టులు కాదని వారు మన దేశ పౌరులని అన్నారు. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తో చర్చలు జరిపినప్పుడు మన దేశ పౌరులైన నక్సలైట్లతో శాంతి చర్చలు జరపడం పెద్ద కష్టమేమీ కాదని, ఆటంకం ఏమి రాదని వారన్నారు. సిద్ధాంతపరమైన విభేదాలే తప్ప మరొకటి కాదని, రెండు తుపాకి గొట్టాల ద్వారా సమస్య పరిష్కారం కాదని రాజకీయ చర్చలు జరిపి శాంతి ఒడంబికకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని నారాయణ కోరారు.

# ఓపెన్ నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఎల్లమ్మబండ. ఈరోజు తెలంగాణ. మే 26** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ నుండి గురు గోవింద్ సింగ్ కాలనీ వరకు ఉన్న ఓపెన్ నాలా పూడిక తీత (డీసిల్టింగ్) పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు ఎఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. ఇప్పుడే పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి వరద నీరుతో కాలనీలు ముంపుకు గురవ్వకుండా చూడాలని అధికారులకు సూచించారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జి.ఎచ్.ఎం.సి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ముజీబ్, రాజు గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళ దారుణ హత్య?



**రాజన్న జిల్లా: మే26. ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి**రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అతి సమీపంలో మల్లవ్వ అనే మహిళను ఈరోజు అతి కిరాతకంగా హత్య చేశారు. చందుర్తి మండలానికి చెందిన బొల్లు మల్లవ్వ,(60)అనే మహిళ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రధాన రహదారిపై అతి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయి నట్టు తెలిసింది, భూ తగాదాలే ఈ హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి ఉంది.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

మంగళవారం 27 మే 2025

## ప్రధానిగా 11 ఏళ్లు పూర్తి..! ఈ 11 ఏళ్ల కాలంలో దేశానికి మోదీ ఏం చేశారు?

2014 నుండి ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా బలపడింది, ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఆయుష్మాన్ భారత్, జన్ ధన్ యోజన వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేశాయి. మోదీ పాలనలో దేశం అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.%2014 మే 26.. సాయంత్రం 6 గంటల 13 నిమిషాలకు భారత దేశ ప్రధాన మంత్రిగా తొలిసారి నరేంద్ర మోదీ ప్రమాణాస్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన పాలన నిరాంటంకంగా కొనసాగుతోంది. 2014, 2019, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో.. అఖండ విజయాలను నమోదు చేసి.. వరుసగా మూడు సార్లు ప్రధాని పదవిని స్వీకరించారు. అప్రతిహతంగా దూసుకెళ్తున్న మోదీ పాలన నేటితో 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. భారత దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత అత్యధిక కాలం ఈ దేశానికి సేవలందించిన ప్రధానిగా నరేంద్ర మోదీ పేరు చిరస్థాయిగా చిలిచిపోనుంది. ఇంత పెద్ద ఘనత సాధించిన ప్రధాని మోదీ.. తన ఈ 11 ఏళ్ల పాలనలో దేశానికి ఏం చేశారు? గతంలో మరే ప్రధాని సాధించలేనిది ఆయన ఏం సాధించారనే విషయాల గురించి మనం మాట్లాడుకోవాలి. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకుంది. మోదీ క్రియాశీలక నాయకత్వంలో దేశం కొత్త పుంతలు తొక్కింది. తాజాగా.. జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. యునైటెడ్ స్టేట్స్, చైనా, జర్మనీ తర్వాత అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే అని గర్వంలో ప్రతి భారతీయుడు చెప్పుకోవచ్చు. బలమైన జాతీయ భద్రతా చర్యల గురించి మాట్లాడుకుంటే.. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్, 2019లో జరిగిన బాలకోట్ వైమానిక దాడి ఆయన నాయకత్వంలో భారత్ బలమేంటో ప్రపంచానికి తెలిసొచ్చింది. ఇటీవలెఉ పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ ఎంత దృఢంగా స్పందించిందో చూశాం. మన దేశ పౌరులపై పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ కూల్చాం. ఆపరేషన్ సిందూర్‌తో ఈ ప్రపంచానికి భారత సైనిక శక్తి గురించి చాటిచెప్పాం. ఈ సాహసోపేతమైన చర్యలు భారతదేశ ప్రతిష్టను పెంచాయి. అదే సమయంలో మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ పరివర్తన, వ్యాపార సౌలభ్యానికి అపూర్వమైన ప్రాధాన్యతనిచ్చింది. భారత్‌మాల హైవే నెట్‌వర్క్, స్మార్ట్ సిటీలు, రైలు, వాయు కనెక్టివి వేగవంతమైన విస్తరణ వంటి ప్రాజెక్టులు భారతదేశ స్థాయిని పెంచడంలో దోహదపడ్డాయి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాల అమలు వంటి వ్యూహాత్మక ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షించాయి. సాంకేతిక ఆవిష్కరణలు, అభివృద్ధి, అంతర్జాతీయ దౌత్యం వంటివి భారతదేశాన్ని ప్రపంచ శక్తి మార్చేందుకు దోహదపడుతున్నాయి. సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్ మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలన ను అందించే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారు. మోదీ నాయకత్వంలో భారత్‌లో వేగంగా పేదరిక నిర్మూలన జరుగుతున్నదని ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. నీతి ఆయోగ్ తాజా నివేదిక ప్రకారం.. గత తొమ్మిదేళ్లలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారు. పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన కార్యక్రమాలు ఈ అద్భుత విజయానికి కారణం అయ్యాయి. ప్రస్తుతం ప్రపంచంలో అతి పెద్దదైన ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ నిర్వహణకు భారతదేశం వేదిక అయింది. 50 కోట్ల మంది భారతీయులకు వర్తించే ఈ ఆయుష్మాన్ భారత్ పేదలకు, మధ్యతరగతి ప్రజలకు భరించగల స్థాయిలో నాణ్యమైన వైద్యసేవలను సమకూర్చుతుంది. భారతదేశంలో ఆరోగ్య రంగంపై ప్రజలలో ఉన్న అతి పెద్ద అసంతృప్తిని ఆయుష్మాన్ భారత్ తొలగించిందని ప్రపంచ ప్రతిష్ఠాత్మక ఆరోగ్య జర్నల్‌గా పేరు పొందిన లాన్సెట్ ప్రశంసించింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను ప్రాధాన్యతా స్థానంలో నిలపడమే ప్రధాని మోదీ ప్రయత్నం అని ఈ పత్రిక గుర్తించింది. ఆర్థిక కార్యకలాపాలకు దూరంగా ఉండిపోవడమే పేదలకు పెద్ద శాపం అని గుర్తించిన మోదీ ప్రభుత్వం ప్రతి ఒక్క భారతీయునికి బ్యాంకు ఖాతా అందించే లక్ష్యంతో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ను ప్రారంభించింది. ఇప్పటికి 35 కోట్ల మందికి పైగా జన్ ధన్ ఖాతాలు అందుకున్నారు. ఈ ఖాతాలు బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులో లేని వారికి బ్యాంకులను చేరువ చేయడంతో పాటు సాధికారితకు కూడా తలుపులు తెరిచింది. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాల వారికి బీమా, పింఛను అందించే జన్ సురక్షను కూడా ఆవిష్కరించారు. ఈ 'జమ్ ట్రినిటీ' (జన్ ధన్–ఆధార్–మొబైల్) మధ్యదళారీలను నిర్మూలించి, సాంకేతిక విజ్ఞానం ఆధారంగా పారదర్శకత్వాన్ని, వేగాన్ని తీసుకొచ్చింది. దేశ చరిత్రలో తొలి సారిగా ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధన్ యోజన ద్వారా అవ్యవస్థీకృత రంగంలో 42 కోట్ల మందికి పైగా పింఛన్ అందించారు. 2019 ఎన్నికల ఫలితాల అనంతరం మంత్రిమండలి ఒకటో సమావేశంలో వ్యాపారులకు కూడా అదే తరహా పింఛను పథకాన్ని ప్రకటించారు. పేదలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ లను ఇవ్వడం లక్ష్యంగా 2016లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను ప్రవేశపెట్టారు. 7 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాల సుదీర్ఘ కాలం గడచిన తరువాత కూడా విద్యుత్తు సరఫరా లేని 18,000 గ్రామాల కు విద్యుత్తు సౌకర్యం కల్పించారు. 2014, 2024 మధ్య కాలంలో 4.2 కోట్లకు పైగా ఇళ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కట్టించారు. జూన్ 2024లో మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత క్యాబినెట్ తొలి నిర్ణయాల్లో ఇది ఒకటి.

## చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్




### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్

**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 26** వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యతగల చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సమాజంతోనే పుట్టిన చేనేత వృత్తి పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాను రాను నిర్వీర్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగానికీ ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ఈ వృత్తి ఆధునీకరించి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు చేనేత రంగాన్ని పరిరక్షించాలి తదితర డిమాండ్లలపై తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. సిపిఐ ఎంఎల్ నెల్లికంటి సత్యం, చేనేత రంగ నిపుణులు దొంతి నర్సింహ్మారెడ్డి, సిపిఐ(ఎం)సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ చేరుపల్లి సీతారాములు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నరసయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి ధనంజయ, చిక్క దేవాదాసు , రాపోలు జగన్, దాసు సురేష్, రాపోలు వీర మోహన్,ఏశాల అశోక్, కోట రాజయ్య, జల్లి రాములు, పెండెం సర్వేశం, చేవూరి ధనంజయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎస్ సబ్ తరహాలో బిసిలకు సైతం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. తద్వారా కుల వృత్తుల పరిరక్షణకు వృత్తుల వారికి నిధులను కేటాయించి వాటిని ఆధునీకరించి వాటిపై ఆధారపడిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో చేనేత సహకారా సంఘాలకు ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని దీంతో చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అయితే ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తమ వర్గ స్వభావం ఒక్కటే అన్నట్లుగా వ్యవహారిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటిని దాటే వేసే ప్రయత్నం చేస్తోందని, ఇది మంచిది కాదని ఇలాంటివే భవిష్యత్ అధికారానికి దూరం చేస్తాయని హెచ్చరించారు. చేనేత రంగం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని కూనంనేని సాంబశివరావు చేనేత సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఎంఎల్ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాలకులందరూ ఒక్క తాను ముక్కలేనని, ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప వారికి వృతిదారుల సమస్యలను పరిష్కారించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. రైతన్నలు తమ అసాధారణ ఉద్యమంతో కరుడుకట్టిన ప్రధాని నరేంద్ర మోదీ మెడలు వచ్చారని, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడ ఆ తరహా ఉద్యమం అవసరమన్నారు. ఇందుకు రాజకీయాలకు అతీతంగా విశాల వేదిక ఏర్పాటు చేసుకుని ఉద్యమించినప్పుడే పాలకులు మన సమస్యలను పరిష్కరిస్తారని సూచించారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి శాసనమండలి వేదికగా తన గళాన్ని వినిపిస్తానని, మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువ వెళ్లడంతో పాటు ఈ ఉద్యమానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు సంఘటితం కావాలన్నారు. మురళి మాట్లాడుతూ అధికారమే వజ్రాయుధమని దానిని అందిపుచ్చుకోవాలంటే పద్మశాలిలు చట్టసభల్లో అడుగు పెట్టాలన్నారు. అప్పుడే మన గళం వినిపించడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని,ఇందుకు ఇప్పటి నుంచే సంసిద్ధం కావాలని ఆయన కోరారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిడిపిలో చేనేత రంగం వాటా 5 శాతమని, ఇంత ఆదాయాన్ని సమకూర్చుతున్న ఈ రంగాన్ని పాలకులు పనికట్టుకుని మరి నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గతంలో చేనేత రంగానికి నాబార్డు ద్వారా రూ. 1000 కోట్లు రుణాలుగా ఇచ్చేందని, వీటిని పూర్తిగా నిలిపివేయడంతో చేనేత కార్మికులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు రుణాలు తీసుకునే వాటిని తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం వీటిని ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించారు.

## అచ్చంపేటలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన. ఉప ముఖ్యమంత్రి బట్టి



**అచ్చంపేట. బల్మూర్. ఈరోజు తెలంగాణ. మే 26**ఈరోజు నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామం లో...వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న .. గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క గారు , ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి గారు ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి మెగారెడ్డి , కార్పొరేషన్ చైర్మన్లు ఉబేదుల కొత్వాల్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వివిధ విభాగాల చైర్మన్లు పాల్గొన్నారుఅచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరై ప్రారంభించారు.

## ఆపరేషన్ సింధూర్ ప్రారంభించిన 30 నిమిషాల్లోనే పాక్‌కు తెలియజేశాం: మంత్రి జైశంకర్

ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన ఘటనకు ప్రతీకారంగా, భారత్ పాక్‌పై ఈ ఈ ప్రతీకారాన్ని తీర్చుకుంది. ముఖ్యంగా పర్యాటకుల కోసం, సరిహద్దు వెంబడి తొమ్మిది ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని మే 7న..%ఆపరేషన్ సింధూర్ ప్రారంభించిన 30 నిమిషాల్లోనే భారతదేశం పాకిస్తాన్‌కు సమాచారం అందించిందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సోమవారం పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీకి తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా భారతదేశం వైమానిక దాడులు నిర్వహించి, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (%ూశీఖ%)లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ సింధూర్ మే 7 రాత్రి ప్రారంభించింది. ఆపరేషన్ సింధూర్ ప్రారంభమైన అరగంటలోపు ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పాకిస్తాన్‌కు తెలిపినట్లు విదేశాంగ మంత్రి చెప్పినట్లు వర్గాలు తెలిపాయి. విదేశీ వ్యవహారాలపై పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం ఎస్. జైశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆపరేషన్ సింధూర్, సీమాంతర ఉగ్రవాదం గురించి చర్చించారు. కెసి వేణుగోపాల్, మనీష్ తివారీ, ముకుల్ వాస్నిక్, ప్రియాంక చతుర్వేది, అపరాజిత సారంగి, గుర్జీత్ సింగ్ ఔజ్లా సహా పలువురు ఎంపీలు ఇందులో పాల్గొన్నారు.

స్లామాబాద్ చొరవతో భారతదేశం–పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (%ణ+మీ%లు) ప్రత్యక్ష సంభాషణ జరిపిన తర్వాత, ఉద్రిక్తతలు పెరగకుండా ఉండటానికి ఈ విషయంపై పాకిస్తాన్‌తో వివరించిన తర్వాత రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారతదేశం ఖచ్చితత్వంతో వ్యవహరించిందని, ఉద్రిక్తతలు పెరగకుండా ఉండటానికి పాకిస్తాన్‌కు వెంటనే ఈ విషయాన్ని తెలియజేశామని జైశంకర్




సభ్యులకు వివరించినట్లు సమావేశంలో పాల్గొన్న వర్గాలు తెలిపాయి.

భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణపై అమెరికా వాదనకు సంబంధించి, విదేశాంగ మంత్రి మాట్లాడుతూ.. భారతదేశం వైఖరిని తెలియజేశామని, వాళ్ళు కాల్చారు, మనం కాల్చాము. వాళ్ళు ఆగిపోతే, మనం కూడా ఆగిపోతాం.. పాకిస్తాన్ పెద్ద ఎత్తున ప్రతీకారం తీర్చుకోవచ్చని అమెరికా విదేశాంగ కార్యదర్శి నిఘా సమాచారం ఇచ్చినప్పుడు పాకిస్తాన్ దాడిని పెంచితే, తాము కూడా అదే విధంగా స్పందించడానికి సిద్ధంగా ఉన్నామని భారతదేశం గట్టిగా స్పందించిందని ఎస్ జైశంకర్ అన్నారు.

ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన ఘటనకు ప్రతీకారంగా, భారత్ పాక్‌పై ఈ ప్రతీకారాన్ని తీర్చుకుంది. ముఖ్యంగా పర్యాటకుల కోసం సరిహద్దు వెంబడి తొమ్మిది ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని మే 7న తెల్లవారుజామున ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ దాడులను ప్రారంభించింది.

## ఎడిటోరియల్

# అమెరికా ప్రతిష్ఠకే తీరని నష్టం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖ్మీతీఎవతీం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబంధాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు.అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే (%ఖ్మీతీఎవతీం%). కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికే పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది.తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011-12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 2012-13లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు.

# నాజీల ఓటమికి కారణాలు -సామ్రాజ్యవాదుల కట్టుకథలు



%నాజీ జర్మనీని ఓడించినది ప్రధానంగా సోవియట్ యూనియన్. తమ మాతృ దేశ రక్షణ కోసం సోవియట్ ప్రజలు చేసిన అపార త్యాగాలు ఎవరి ఊహలకూ అందనంత స్థాయిలో ఉన్నాయి. ఐతే, మొదటినుంచీ పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు ఈ సత్యాన్ని ఏదో ఒక విధంగా మరుగుపరిచి నాజీ జర్మనీ ఓటమికి కారణం తాము చేసిన ప్రయత్నాలే అని చెప్పుకోడానికి ప్రయత్నిస్తూనే వున్నారు. ప్రారంభంలో ఈ ప్రయత్నం చాప కింద నీరులాగా సాగింది. అప్పట్లో కనీసం ఆ పశ్చిమ దేశాల ప్రజలు కూడా వారి ప్రచారాన్ని విశ్వసించలేదు. ఇక ఆ పశ్చిమ దేశాల మేధావులైతే ప్రత్యక్షంగా ఆ యుద్ధాన్ని చూసినవారు గనుక అది ఎలా పరిణమించిందో తెలుసు గనుక ఈ తప్పుడు ప్రచారం వారి వద్ద చెల్లలేదు.

నేను వ్యక్తిగతంగా పొందిన అనుభవాన్ని మీతో పంచుకుంటున్నాను. ప్రొఫెసర్ జోన్ రాబిన్సన్ ప్రఖ్యాత వామపక్ష కీన్షియన్ ఆర్థికవేత్త. పలు కేంబ్రిడ్జి సెమినార్లలో ఆమెతోబాటు పాల్గొన్నాను. ఆ సెమినార్లలో ఎవరైనా సోవియట్ యూనియన్ మీద చేసిన విమర్శలు శృతి మించినప్పుడు ఆమె "సోవియట్ యూనియనే గనుక లేకుంటే మనం ఇప్పుడు ఇలా సెమినార్లలో కూర్చుని వుండగలిగేవాళ్ళం కాదు" అని గట్టిగా స్పందించేవారు. ఆమె తండ్రి ఒక ప్రఖ్యాత బ్రిటిష్ సైనిక జనరల్. అతను ఏ రకంగా చూసినా కమ్యూనిస్ట్ అనుకూలుడు కాడు. కాని అతడి కుమార్తెకు నాజీలపై పోరులో సోవియట్ యూనియన్ పాత్ర గురించి ఇటువంటి అభిప్రాయం ఉండేది. ఇదే విధమైన అభిప్రాయాన్ని చాలామంది పశ్చిమ దేశాల విద్యావేత్తలు కలిగివుండేవారు. ఐతే కాలం గడుస్తున్నకొద్దీ, కొత్త తరాలు రంగం మీదకు వస్తున్నకొద్దీ, సోవియట్ యూనియన్ పాత్రను మరుగుపరిచే కట్టుకథలకు బలం పెరిగింది. ఈ కొత్త తరాల వారు ఆ యుద్ధాన్ని ప్రత్యక్షంగా చూసినదీ లేదు, దాని గురించిన విషయ పరిజ్ఞానమూ వారికి లేదు. అందుకే ఈ కట్టుకథల ప్రభావం పెరుగుతూ వచ్చింది.

ఈ విధంగా సత్యాన్ని మరుగుపరిచే విషయంలో హాలీవుడ్ కూడా తెలిసో తెలియకో తన వంతు పాత్ర పోషించింది. హాలీవుడ్‌లో నిర్మించిన పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలు -'ది లాంగెస్ట్ డే', 'ది గన్స్ ఆఫ్ నవ్రాన్, మొదలు 'సేవింగ్ ప్రైవేట్ రియాన్' వరకూ-పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు నాజీలకు వ్యతిరేకంగా ఎలా 'గొప్పగా' పోరాడారో, ఏ విధంగా నాజీలను ఓడించారో ఆ చిత్రాల్లో చూపించారు. ఈ చిత్రాలు పశ్చిమ దేశాల ప్రేక్షకుల కోసం ప్రధానంగా ఉద్దేశించబడ్డాయి. అందుకే ఆ చిత్రాల మౌలిక కథనాలు ఆ విధంగా ఉన్నాయి. కాని రెండవ ప్రపంచ యుద్ధం ప్రధానంగా నాజీ జర్మనీకి, పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలకు నడుమ జరిగినట్టు, నాజీలను, దాని మిత్రులను పశ్చిమ దేశాలు ఓడించినట్టు జరుగుతున్న తప్పుడు ప్రచారానికి ఆ చిత్రాలు బలాన్ని చేకూర్చాయి.ఆ యుద్ధంలో బ్రిటన్ సుమారు 5 లక్షల మంది ప్రజల ప్రాణాలను కోల్పోయింది. వారిలో సైనికులు, పౌరులు కూడా ఉన్నారు. అమెరికా అంతకన్నా తక్కువ సంఖ్యలోనే ప్రాణ నష్టాన్ని చవి చూసింది. దీనిని సోవియట్ యూనియన్‌తో పోల్చి చూడండి. ఆ దేశం 2 కోట్ల 70 లక్షల మంది ప్రజల ప్రాణాలను కోల్పోయింది. కాని ఈ వాస్తవం పాశ్చాత్య దేశాల ప్రజల జ్ఞాపకాల్లో ఎక్కడా మిగలలేదు. వాస్తవానికి యుద్ధంలో ఎంతెంతమంది ప్రాణాలను త్యాగం చేశారన్నది ప్రధానం కాదు. ఆ సంఖ్య ఎంత తక్కువైనా, వారి త్యాగాలను గౌరవించాల్సిందే. కాని పాశ్చాత్య దేశాల ప్రజానీకం జ్ఞాపకాల్లో సోవియట్ ప్రజల అపార త్యాగాలకు ఏ స్థానమూ లేకపోవడం మాత్రం చాలా అన్యాయం.పశ్చిమ దేశాలు ఆ యుద్ధం ముగిసిన తర్వాత మొదలుబెట్టిన ప్రచ్ఛన్న యుద్ధ వ్యూహానికి ఇది చాలా ఉపయోగపడింది. సోవియట్ యూనియన్ త్యాగాలను మరుగుపరచడంతోబాటు, సామ్రాజ్యవాద దేశాలు మరొక దుర్మార్గమైన ప్రచారానికి తెర తీశారు. సోవియట్ యూనియన్ విస్తరణ కాంక్షతో ఉందని, పశ్చిమ యూరప్‌ను ఆక్రమించుకోడానికి పథకాలు పన్నుతోందని వారు ప్రచారం మొదలుబెట్టారు. అప్పుడే ముగిసిన యుద్ధంలో ఏకంగా 2 కోట్ల 70 లక్షల మందిని పోగొట్టుకుని భారీ స్థాయిలో వినాశనాన్ని చవిచూసిన సోవియట్ యూనియన్ అంత త్వరలో ఏవిధంగా విస్తరణకు పూనుకుంటుంది? ఈ ఇంగిత జ్ఞానం కూడా పశ్చిమ దేశాల ప్రచారకులకు లేదు. విన్‌స్టన్ చర్చిల్ వంటి పక్కా సామ్రాజ్యవాది నాయకత్వంలో సోవియట్ వ్యతిరేక ప్రచారానికి పూనుకున్నారు. యూరప్‌కు సోవియట్ నుండి ప్రమాదం పొంచి వుందని పాట ఎత్తుకున్నారు. నిజానికి యూరప్ దేశాల పాలకవర్గాల ఆధిపత్యానికి రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో అంతర్గతంగానే తీవ్ర సవాలు ఎదురైంది. దానిని తిప్పికొట్టడానికి ఆ పాలకవర్గాలు ప్రజలకు పలు రాయితీలను ఇవ్వవలసి వచ్చింది. అటువంటి రాయితీలలో సంక్షేమ రాజ్యం అనేది ఒకటి. దేశీయంగా సంక్షేమరాజ్యాన్ని ఏర్పరచడంతోబాటు తమ ఆధీనంలో ఉన్న వలసలకు స్వతంత్రాన్ని ఇవ్వడం రెండవది (ఈ రెండవ చర్యకు చర్చిల్ పూర్తి వ్యతిరేకి).వాస్తవానికి యాల్టాలో, పోట్స్‌డామ్ సమావేశాల్లో కుదిరిన అవగాహనకు సోవియట్ యూనియన్ పూర్తిగా కట్టుబడి వ్యవహరించింది (ఫాసిస్టు కూటమికి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులు ఈ రెండు సమావేశాల్లో పాల్గొన్నాయి). వాస్తవానికి గ్రీస్‌లో విప్లవం ఆ కాలంలో తలెత్తినప్పుడు దానికి సహాయంగా నిలవడానికి సోవియట్ యూనియన్ ముందుకు రాలేదు. ఆ కారణంగా గ్రీక్ విప్లవం ఓటమిపాలైంది. ఐనా సరే, సామ్రాజ్యవాదులు మాత్రం సోవియట్ యూనియన్‌ను ఒక భూతంగా చిత్రించడం మాత్రం మానుకోలేదు. ఆ ప్రచారం ద్వారా పశ్చిమ దేశాల పాలకవర్గాలు తమ ఆధిపత్యానికి ఎదురౌతున్న సవాలును తట్టుకోడానికి ప్రయత్నించారు.బ్రిటిష్ వలసగా భారతదేశం ఉన్నప్పుడు ఇక్కడి ప్రజల నుండి బలవంతంగా చేయించిన త్యాగాలు పశ్చిమ దేశాలు అన్నీ కలిసి రెండో ప్రపంచ యుద్ధంలో చేసి త్యాగాలకన్నా చాలా ఎక్కువ అన్నది చాలా మంది గుర్తించరు. ఆ యుద్ధంలో తూర్పు రంగాన బ్రిటన్ జపాన్‌తో తలపడవలసి వచ్చింది. అందుకయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అప్పటి భారతదేశం లోటు బడ్జెట్ ద్వారా భరించింది. ఆ యుద్ధంలోకి భారతీయులు వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండానే బలవంతంగా లాగబడ్డారు. భారతదేశం నుండి యుద్ధ ఖర్చుల నిమిత్తం బ్రిటన్ బలవంతంగా రుణాలు తీసుకుంది. ఆ రుణాలను న్యాయంగా ఇండియాకు తిరిగి చెల్లించాల్సి వుంది. కాని యుద్ధం ముగిసిన చాలా కాలం వరకూ తిరిగి చెల్లించనేలేదు. బడ్జెట్‌లో ఏర్పడిన లోటు కారణంగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో అప్పుడు ఎటువంటి రేషనింగు విధానమూ లేదు. దాంతో బెంగాల్ గ్రామీణ ప్రాంతాల్లో విపరీతమైన కరువు ఏర్పడింది. ఆ కరువుకు 30 లక్షల మంది బలయ్యారు (అదే బ్రిటన్‌లో మొత్తం యుద్ధకాలం అంతటికీ 5 లక్షల మంది మాత్రమే మరణించారు). ధరల పెరుగుదల కారణంగా బ్రిటన్ ఇండియాకు తిరిగి చెల్లించవలసిన రుణం విలువ

# కౌలు రైతులపై శీతకన్ను



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖ్మీతీఎవతీం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబంధాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు.అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే (%ఖ్మీతీఎవతీం%). కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికే పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది.

తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011- 12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 2012-13లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు. తెలంగాణలో 2021 -22లో వ్యవసాయ గణాంకాల లెక్కల ప్రకారం 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం కమతాల సంఖ్య 64 లక్షలు. అందులో దాదాపు 22 లక్షల కమతాలు కౌలు రైతులవే. వారి సాగు చేస్తున్న భూమి 42% గా ఉంది. ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలురైతే. 91% కౌలు చెల్లింపు నగదు రూపంలో ఉండగా, 7.5 శాతం పంట రూపంలో చెల్లిస్తున్నారని, 38.3% ఒప్పంద సమయంలోనే పూర్తిగా కౌలు చెల్లిస్తుంటే, 20.5% సగం కౌలు ముందు సగం తర్వాత చెల్లిస్తున్నారని, 41% కౌలు పంట కోతల తర్వాత చెల్లిస్తున్నారని రైతు స్వరాజ్ వేదిక స్టడీ తెలియచేస్తున్నది. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య, కౌలు భూమి విస్తీర్ణం నిరంతరం పెరుగుతూ ఉంది. అత్యధిక మంది కౌలుదారులు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించి భూమి సాగు చేస్తున్నారు. పంట నష్టపోయిన సందర్భంలో ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోతున్నారు. భూమిని కౌలుకు ఇవ్వటం ప్రోత్సహించాలని ప్రపంచ బ్యాంక్ చెప్పినందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, భూసంస్కరణలు అమలు జరపకుండా భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారు. దీన్ని సమర్థించుకోవటానికి చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకం కాదని, ఉత్పాదక పెరగదనే ప్రచారం ప్రారంభించారు. వాస్తవంగా చిన్న కమతాల వల్లే ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని అనేక సర్వేలు వెల్లడించాయి. మోడీ ప్రభుత్వ సూచనల మేరకు నీతిఆయోగ్ భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం మెరుగు పరచటం కోసమంటూ 2016లో వ్యవసాయ భూమి కౌలుపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. ఈ నమూన చట్టంలో ప్రభుత్వ అందించే అన్ని రకాల సహాయాలకు కౌలురైతులు అర్హులు అయ్యే విధంగా చట్టం రూపొందించినట్లు చెప్పింది. యజమానికి పూర్తి భద్రత కల్పిస్తూ, కౌలు రైతుకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, దీర్ఘకాలికంగా భూమిని కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమిని పొందలేదని, ఎలాంటి సమయంలోనైనా కౌలుదారుని ముందుగా హెచ్చరించి కౌలు రద్దు చేసుకోవచ్చని నమూన చట్టంలో పేర్కొన్నారు. భూపంపిణీ గురించి చట్టంలో ప్రస్తావనే లేదు.గత కౌలుదారీ చట్టాల్లోనూ, నీతిఆయోగ్ నమూనా చట్టంలో గాని కౌలురైతుకు ఎటువంటి హక్కులు లేవు. భూయజమాని ఇష్టాయిష్టాలపై భూమి కోసం కౌలు రైతు ఆధారపడి ఉండాలి. ఇలాంటి చట్టాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించవు. మానవ మనుగడకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అలాంటి వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతాంగం పరిస్థితి ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సేద్యపు ఖర్చులు ఎక్కువ కావటం, అందుకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, ప్రభుత్వం ప్రకటించే పరిహారాలు అందకపోవటం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై 1,53,113 ఉండగా, కౌలు రైతు కుటుంబాలు మాత్రం సగటున 2.70 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నారు.